అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
ఆదివారం 13 ఆగస్టు 2023

ఆయుర్వేద వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియా సింగరేణి సేవా సమితి ద్వారా మాతా రిసోర్స్ సెంటర్ హైదరాబాద్ డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో గోలేటి టౌన్‌షిప్‌లోని సీఈఆర్ క్లబ్‌లో ఈ నెల 16వ తేదీన ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించనున్నట్టు జీఎం రవిప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, సాయంత్రం మూడు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులైన కీళ్ల, మోకాళ్ల నొప్పులు, బీపీ, షుగర్, పక్షవాతం, అజీర్ణం, మలబద్ధకం, ఆస్తమా తదితర వ్యాధులపై మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. బెల్లంపల్లి ఏరియాలోని కార్మికులు, మాజీ కార్మికులు, కుటుంబసభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

ప్రభుత్వ వైద్యాధికారులు స్థానికంగా ఉండాలి

- జిల్లా వైద్య అధికారి రామకృష్ణ

నవతెలంగాణ-కౌటాల

ప్రభుత్వ వైద్యాధికారులు స్థానికంగా ఉండాలి అని జిల్లా వైద్య అధికారి రామకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని గుండాయిపేట్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న కేంద్ర బృందం తనిఖీ చేయనున్నట్లు అక్కడి వైద్యులకు తెలిపారు. ప్రాథమిక ఉప కేంద్రంలో మరమ్మతులు చేసి, వైద్యులు స్థానికంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి ఎండీఏ రికార్డులను పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట కౌటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు నవత, ఎంఎల్‌హెచ్‌ఎఫ్ ప్రవలిక, డీపీఓ ధరమ్ సింగ్ ఉన్నారు.

లక్కీ ముగిసినా..కేటాయింపు ఏదీ..?

- డబుల్ బెడ్‌రూంల పంపిణీలో తీవ్రజాప్యం
- రెండో విడత లక్కీడ్రాపైనా స్పష్టత కరువు
- సొంతింటి కలకు దూరమవుతున్న నిరుపేదలు

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్‌రూంల కోసం లక్కీడ్రా ప్రక్రియను పూర్తయినా..ఇండ్ల కేటాయింపు మాత్రం జరగడం లేదు. దీంతో లక్కీలో తమ పేరు వచ్చిందనే సంతోషమే కానీ.. ఇంటి గడప మాత్రం తొక్కడం లేదు. సుమారు రెండు నెలలు గడిచినా ఇండ్ల కేటాయింపు క్రతువు కొలిక్కిరావడం లేదు. ఇక రెండో విడత లక్కీడ్రాపై అధికారుల్లోనూ స్పష్టత కరువవుతోంది. దీంతో ఆయా కాలనీల్లో అద్దె ఇంట్లో ఉంటూ కాలం వెళ్లదీస్తున్న నిరుపేదలు సొంతింటి కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. మొదటి విడత ఇండ్లను ఎప్పటిలోగా కేటాయిస్తారో కూడా స్పష్టత లేకపోవడంతో లక్కీలో పేర్లు వచ్చిన నిరుపేదల్లో నిరుత్సాహం కనిపిస్తోంది. అధికారుల నిర్ణయం కోసం కండ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. దరఖాస్తుల ప్రక్రియలో అర్హులను తేల్చిన అధికారులు లక్కీడ్రా నిర్వహణలో ఎందుకు జాప్యం చేస్తున్నారో అంతుచిక్కని వ్యవహారంలా మారింది.



నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఇండ్లులేని నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఆదిలాబాద్ పట్టణ శివారులో డబుల్ బెడ్‌రూంలను నిర్మించింది. అనేక ఏండ్లుగా అద్దె ఇండ్లలో..రేకులో షెడ్డులో జీవనం సాగిస్తున్న నిరుపేదలకు వీటిని కేటాయించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ధారించింది. ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 49వార్డులు ఉండగా కేఆర్‌కే కాలనీ, మావల పరిధిలోని 170 సర్వే నెంబర్‌లో 982ఇండ్లను నిర్మించింది. వీటి కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించింది. తొలి విడతలో మున్సిపాలిటీ పరిధిలోని 32వార్డులకు సంబంధించిన అర్హులైన దరఖాస్తులకు అధికారులు లక్కీడ్రా నిర్వహించారు. ఈవిడతలో 7902 మంది దరఖాస్తులు చేసుకోగా పరిశీలన అనంతరం అధికారులు 2538మందిని అర్హులుగా గుర్తించారు. వీరిలో రిజర్వేషన్‌ల ప్రకారం లక్కీ డ్రా నిర్వహించి 618మందిని ఇండ్ల కోసం ఎంపిక చేశారు. ఈ ప్రక్రియ ముగిసి రెండు నెలలు గడిచినా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది. అధికారుల అలసత్వ వైఖరి కారణంగా లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూంలలో అడుగు పెట్టలేకపోతున్నారనే విమర్శలున్నాయి.

రెండో విడత లక్కీడ్రా ఎప్పుడో..?

తొలి విడత లక్కీ డ్రా పూర్తికావడంతో ఇండ్ల కేటాయింపు జరుగుతుందని సొంతిటి కల నెరవేరుతుందనే ఆశతో ఉన్న నిరుపేదలకు అందని ద్రాక్షగానే మారింది. అద్దె ఇంటి కష్టాలు దూరమవుతాయని భావించిన వారికి నిరాశ తప్పడం లేదు. మొదటి విడత లక్కీ డ్రా నిర్వహించిన అధికారులు రెండో విడతపై ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు. రెండో విడతలో పట్టణంలో విలీనమైన మావల, ఆదిలాబాద్‌రూరల్‌తో పాటు మిగిలిన రెండు కాలనీలకు సంబంధించి లక్కీ డ్రా నిర్వహించాలని భావించారు. మిగిలిన 354 ఇండ్ల కోసం 2365 దరఖాస్తులు అందాయి. వీటిని క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన అధికారులు 1123మందిని అర్హులుగా తేల్చారు. అర్హుల జాబితాను టీఎస్‌టీఎస్ వెబ్‌సైట్‌లో క్రోడీకరించారు. కానీ రెండో విడత లక్కీ డ్రాపై అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు.మరికొన్ని రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తుందనే ప్రచారం జరగడంలో ఇండ్ల కోసం ఆశగా ఎదురుచూస్తున్న లబ్ధిదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టిసారించి ఇండ్ల కేటాయింపు పూర్తిచేసి పేదల ఇబ్బందులను దూరం చేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలి

- డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈ నెల చివరిలో నిర్వహించ తలపెట్టిన గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేసి, ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి అత్మకూరి చిరంజీవి డిమాండ్ చేశారు. వామపక్షాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 29,30 తేదీలలో జరిగే గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేసి 2 నెలల తర్వాత గ్రూప్-2 పరీక్షను జరపాలని డిమాండ్ చేశారు. గురుకుల బోర్డు పరీక్షలు ఈ నెల 23 వరకు ఉండడంతో అభ్యర్థులు సన్నద్ధం అయ్యేందుకు సమయం లేకపోవడంతో తీవ్రంగా అభ్యర్థులు నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రూప్-2 సిలబస్ మారిందని దీంతో రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికే గ్రూప్-1 పేపర్ లీకేజీల వల్ల నిరుద్యోగ అభ్యర్థులు మానసిక ఒత్తిడికి గురయ్యారని మళ్లీ ఈ పరీక్షలకు సమయం ఇవ్వకుండా నిర్వహిస్తే అభ్యర్థులు భవిష్యత్తుని కోల్పోతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడం వల్లే ఇలాంటి గందరగోళం ఎదురవుతుందన్నారు. ఉద్యోగాల భర్తీ కోసం ప్రత్యేక జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్, గెడం టికానంద్, జిల్లా అధ్యక్షుడు బోర్కుటే శ్యామ్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం నిఖిల్, జాడి తిరుపతి, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి తిరుపతి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, బీఎస్పీ ఆసిఫాబాద్ నియోజక బాధ్యులు భుఖ్యా రాజు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : గ్రూప్-2 పరీక్షలను మూడు నెలలు వాయిదా వేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుమ్మిడె భీమేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక రాజీవ్‌చౌక్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలనే డిమాండ్‌తో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న అభ్యర్థులు, విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమ కేసులు బనాయించడం హేయమైన చర్య అన్నారు. ఈ నెల 23న గురుకుల బోర్డు, జూనియర్ లెక్చరర్ పరీక్షలు ఉన్నందున గ్రూప్-2 పరీక్ష ప్రిపరేషన్‌కు అభ్యర్థులకు సమయం సరిపోవడం లేదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పరీక్షలు మూడు నెలల పాటు వాయిదా వేయాలని, అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ఎస్ సాయికృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు డి ప్రకాష్, నాయకులు నవీన్, హరీష్, విఘ్నేష్, శ్రీశైలం, గణేష్, అఖిల్ పాల్గొన్నారు.



మరో పోరాటానికి విద్యార్థులు సిద్ధం కావాలి

- స్వాతంత్ర్య స్ఫూర్తితో ఉద్యమం నిర్మించాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పూదరి సాయి



నవతెలంగాణ-రెబ్బెన

స్వాతంత్ర్య పోరాట ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ విద్యావ్యవస్థను, పాలకుల అనాలోచిత సంస్కరణపై మరో పోరాటానికి విద్యార్థులు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పూదరి సాయి పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని గోలేటి కేఎల్ మహేంద్రభ వనంలో శనివారం ఘనంగా నిర్వహించారు. శ్వేతఅరుణ పతాకాన్ని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి బాలు నాయక్ ఆవిష్కరించారు. ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన పూదరి సాయి మాట్లాడుతూ స్వాతంత్ర్యం నా జన్మహక్కు అంటూ స్వాతంత్ర్యం కోసం జరిగిన సంగ్రామంలో ఉద్యమించిన మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్‌లో లక్నోనగరంలో ఏర్పడి నేటికి 87 సంవత్సరాలు పూర్తిచేసుకొని 88వ వసంతంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా సుదీర్ఘ ఉద్యమంగా ఎన్నుకోబడిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. మోకాలే విద్యావిధానం మాకద్దంటూ విద్యారంగంలో సంస్కరణ కోసం పోరాడి కొటారి కమీషన్ సిఫారసు అమలుచేయాలని పోరాటం చేసిన ఘనమైన చరిత్ర ఏఐఎస్ఎఫ్‌కే ఉందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్ పెంపు కోసం అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులకు, అశ్లీల సాహిత్యానికి వ్యతిరేకంగా పోరాడడానికి నియమించిందన్నారు. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో తెలంగాణ పోరాట వారసత్వాన్ని పునికిపుచ్చుకొని పోరాడాలన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఏఐఎస్ఎఫ్ పోరాటం చారిత్రాత్మకమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ విద్యా సంస్థలకు ఊడిగం చేస్తూ జాతీయ నూతన విద్యావిధానం పేరుతో విద్యావిధానాన్ని ధ్వంసం చేసే కుట్రలను తిప్పికొడుతామన్నారు. ప్రయివేటు యూనివర్సిటీల బిల్లును తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయం విద్యావ్యవస్థను విచ్ఛిన్నం చేయడానికి చూస్తుందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షణ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు జాడి సాయి, నాయకులు శ్రీరాం, మహేష్, శేఖర్, ఆనంద్, రాకేష్, అనిల్, సాయి పాల్గొన్నారు.

రెండవ ఏఎన్ఎంల వంటావార్పు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్‌తో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఎదుట వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ రెండవ ఏఎన్ఎంలతోపాటు వివిధ రకాల ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం 2వ ఏఎన్ఎంలను శ్రమ దోపిడీకి గురిచేస్తుందని అన్నారు. రెగ్యులర్ చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. నూతన నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో పరీక్ష రాసి ఎంపికయ్యారని తిరిగి మళ్ళీ పరీక్ష అనడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం 20 మార్కులు వెయిటేజీ ఇచ్చిన వధా అవుతుందన్నారు. సీనియార్టీ ఆధారంగా సేవలు రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ నెల 16వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్లు దీనికి సంబంధించి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో సమ్మె నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్, ఉపాధ్యక్షుడు పిడుగు శంకర్, రెండవ ఏఎన్ఎం యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర నాయకులు వసంత, జిల్లా అధ్యక్షురాలు సంతోసి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుణ్యవతి, ఉపాధ్యక్షులు భాగ్య ప్రమీల, ప్రచార కార్యదర్శి భూదేవి, సునీత కోశాధికారి పద్మ, కవిత, రాధిక, పుష్ప, జ్యోతి, ఈశ్వరి, సరస్వతి, మంగ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-వేమనపల్లి

ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు శనివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోలి వేణుమాధవ్‌రావు వేమనపల్లి గ్రామానికి చెందిన స్వరూపకు రూ.22,000, దస్నాపూర్ గ్రామానికి చెందిన కమ్మగోని రాజ్యలక్ష్మికి రూ.36000ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేమనపల్లి సర్పంచ్ కుబిడే మధుకర్, సుంపుటం సర్పంచ్ కొండగొర్ల బాపు, గొర్లపల్లి ఎంపీటీసీ అదే చంద్రకల-శంకర్, సహకార సంఘం చైర్మన్ కుబిడే వెంకటేష్, మండల నాయకులు పురాణం లక్ష్మీ కాంత్, నాయకులు తాళ్ళ తిరుమలేష్ గౌడ్, వేపూరి సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఆర్ రంగనాథం జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నస్పూర్

మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంపూర్ ఏరియాలో గల తాత్కాలిక గ్రంథాలయం (అయ్యప్ప కుటీరం)లో గ్రంథాలయ పితామహుడు ఎస్.ఆర్ రంగనాథం జన్మదిన వేడుకలను శనివారం యువతీ, యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయం ఏర్పాటు చేయాలని ఆలోచన గొప్ప విషయమని, ప్రతి ఒక్కరికి గ్రంథాలయం మేధాశక్తిని పెంపొందిస్తుందని, ముఖ్యంగా యువత పెడదారిన పట్టకుండా ఇలాంటి గ్రంథాలయాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీపెల్లి రాజు, శ్రీను, అభిలాష్ శ్రావణ్ అలేఖ్య సాగర్, సాయి, రాజు, సతీష్ పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు వెంటనే చేయాలి



నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని దంతన్‌పల్లి నుంచి బిర్సాయిపేట్ వరకు రోడ్డు మరమ్మతులు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని బిర్సాయిపేట్ గ్రామంలోని మంచిర్యాల వెళ్లే రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దంతన్‌పల్లి నుంచి బిర్సాయిపేట్‌కి వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారిందని అన్నారు. ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. సుమారుగా 5 కిలోమీటర్ల మేర రోడ్డంతా దెబ్బతిందని అన్నారు. ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. అదే సమయంలో ఆదిలాబాద్ జిల్లా జెడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్ధన్ రాగా వాహనాన్ని అడ్డుకొని ప్రశ్నించగా పనులు చెపిస్తామని చెప్పి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కమిటీ సభ్యురాలు, జెడ్పీటీసీ చారులత రాథోడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి చంద్రయ్య, ఎస్టీ సెల్ కో ఆర్డినేటర్ పుర్క బాపూరావు, నాయకులు పెందుర్ ప్రభాకర్, నాయకులు ఉన్నారు.

నూతన విద్యా విధానం రద్దు చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామన్న, రాజ వేణు
- ఎస్‌టీఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-హాజీపూర్

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీఎఫ్ఐ) 24వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించరు. టీఎస్‌యూటీఎఫ్ సీనియర్ కార్యకర్త బి.కైలాసం పతాక ఆవిష్కరణ చేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోళ్ళ రామన్న, గుర్రాల రాజావేణు మాట్లాడుతూ నూతన విద్యా విధానం 2020 ద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని కేంద్రీకరణ, వ్యాపారికరణ, ప్రయివేటీకరణ, కాషాయీకరణ వైపు తీసుకువెళ్లే ప్రయత్నం జరుగుతోందని దీన్ని ఎస్టీఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు, ఎన్ఈ పీ 2020 రద్దుచేసి కొత్త పాలసీని తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల ఆదాయ మినహాయింపు పరిమితిని పెంచుతామని హామీ ఇచ్చి పెంచకపోవడం ఆక్షేపనీయమని పేర్కొన్నారు. వెంటనే ఆదాయం మినహాయింపు పరిమితిని రూ.8 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అసంబద్ధమైన సీపీఎస్‌ను పీ ఎఫ్ ఆర్డీఏ చట్టం రద్దు చేసి తొలగించాలనన్నారు. అప్పటివరకు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి బి.కిరణ్, జిల్లా కార్యదర్శి వి.కిరణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు వాహిద్, తిరుపతి, రాములు, తిరుపతి, శంకరయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్య పరిష్కరించాలని యూఎస్‌పీసీ ధర్నా



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యుఎస్‌పీసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ నాయకులు శాంతి కుమారి, సోయం ఇందు రావ్, కనక వెంకటేష్, శ్రీనివాస్, జాదవ్ కిరణ్ కుమార్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం జూన్ 30తో పీఆర్సీ గడువు ముగిసినా ఇంతవరకు కమిటీని ఏర్పాటు చేయలేదని, వెంటనే కమిటీ వేసి, కమిటీ రిపోర్టు వచ్చేవరకు మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు ఎలక్షన్ కోడ్ రాకముందే పూర్తి చేయాలని, 317 జీఓ బాధితులకు న్యాయం చేయాలని, ఎయిడెడ్ రెసిడెన్షియల్ మోడల్ స్కూల్ కేజీబీవీ, యూఆర్ఎస్, గురుకుల తదితర అన్ని విద్యాసంస్థల ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే ఇచ్చి వారి సర్వీసులు రెగ్యులర్ చేయాలని, ట్రెజరీలో ఆమోదం పొందిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు నెల మొదటి తేదీన వేతనాలు, పెన్షన్ చెల్లించాలని, గురుకుల ఉపాధ్యాయులకు పనిభారానికి తగ్గట్టుగా పారిటీ స్కేల్స్ మంజూరు చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి ప్రకటించిన 5571 ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులు, 22000 పైగా ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని, కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం 2020ని రద్దు చేయాలని, ఆదాయపు పన్ను పరిమితిని ఎనిమిది లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ 1న చలో హైదరాబాద్ మహాధర్నా నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్య సంఘాల జిల్లా నాయకులు హేమంత్ షిండే, రమేష్, ఉషన్న, విస్తారు, అర్జున్, మొహబ్బత్ రావు, శ్రీనివాస్, నిరంజన్, మహిపాల్, సుభాష్, హరీష్, శ్యామ్ రావు, అనిత, చంద్రకళ, భాగ్యశ్రీ, దీపిక, తిరుపతి, యాదవ్ రావ్ పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు పీఆర్టీయూటీఎస్ నాయకులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన సీపీఎస్ రద్దు సమావేశానికి జిల్లా నుంచి పీఆర్టీయూటీఎస్ నాయకులు తరలివెళ్ళారు. 1 సెప్టెంబర్ 2004 నుండి ప్రవేశపెట్టిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌తో ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలు అనేక ఇబ్బందులు పాలవుతున్నారు. పదవి విరమణ చేస్తే పెన్షన్ రాక వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులు కలుగుతాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రౌతు రవి, దాసరి రామన్న, రేగళ్ల రాము, భత్తుల రవీందర్ పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని యెంద ఆశ్రమ పాఠశాలను శనివారం ఎమ్మెల్యే రేఖా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, హాస్టల్ రూమ్‌లో తిరుగుతూ పరిశీలించారు. విద్యార్థులతో సరదాగా ముచ్చటిస్తూ నవ్వులు కురిపించారు. భోదన సిబ్బందితో మాట్లాడుతూ విద్యార్థులకు మంచి బోధన అందించాలని అన్నారు. ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్ పాయ్‌తో ఫోన్ మాట్లాడుతూ విద్యార్థులకు మరింత వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే బిస్కెట్లను అందజేశారు. అంతకుముందు ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే అజ్మీరా రేఖ నాయక్ కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను లబ్ధిదారులకు అంజేశారు. సీఎం కేసీఆర్ ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా, పేదింటి ఆడబిడ్డకు మేనమామగా పథకాలను అమలు చేస్తున్నారని, చేసే ప్రతి పని ప్రజా మేలు కొసమేనని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.



అనుదినం జనస్వరం www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్
2
ఆదివారం 13 ఆగస్టు 2023

ప్రవాస్ యోజన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన ఆదిలాబాద్, పెద్దపల్లి, మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎంపీ సోయం బాపురావు ఆదిలాబాద్ మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి పాల్గొన్నారు. తాజాగా జిల్లాలోని రాజకీయ పరిస్థితులపై, పార్టీ బలోపేతంపై సమావేశంలో చర్చించారు.

ఘనంగా ఎస్‌టీఎఫ్‌ఐ 24వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-నిర్మల్

ఘనంగా ఎస్‌టీఎఫ్‌ఐ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ప్రభుత్వ పించనర్ల భవనంలో నిర్వహించారు. పతాకాన్ని ఆవిష్కరించి, జెండాను ఎగర వేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఏ.వెంకట్ మాట్లాడారు. రాష్ట్రంలో టీఎస్‌యూటీఎఫ్ అనుబంధంగా జాతీయ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఉపాధ్యాయుల ఉద్యమాలను నడిపిస్తోందని అన్నారు. సామాన్య ప్రజలకు విద్యను అందించేందుకు పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి శంకర్, పెంట అశోక్, నాయకులు బక్కన్న, లక్ష్మణ్, నాగయ్య, పరమేశ్వర్, భూమన్న, మనోహర్‌రెడ్డి, ఫాసిల్, చంద్రశేఖర్, శంకర్, శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

యోగాసనం ఎంపిక పోటీలు

- క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని పోటీల్లో పాల్గొనడమే ముఖ్యమని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బాలూరి గోవర్ధన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని యోగ భవన్‌లో శనివారం జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపిక పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జూనియర్, సబ్ జూనియర్, సీనియర్ల బాలబాలికల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ మేరకు గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషితో యోగాను ఒలంపిక్ ఆటల్లో కలపడం అభినందనీయమన్నారు. గతంలో యోగాను ఆరోగ్యం ప్రశాంతత కోసం చేసేవారని అన్నారు. కానీ ప్రస్తుతం యోగ ఓ క్రీడల్లో భాగమైందని తెలిపారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ కాంతారావు, పేట సెక్రటరీ స్వామి, యోగా అసోసియేషన్ ప్రెసిడెంట్ తిరుపతిరెడ్డి, సెక్రటరీ చేతన్, అన్వేష్ పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని భరంపూర్ గ్రామంలో శనివారం పశువులకు గాలి కుంటు వ్యాది నివారణ టీకాలను మాజీ డీసీసీబీ చైర్మెన్ దామోదర్‌రెడ్డి సర్పంచ్ భగీరథబాయి వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యంగా పశువులలో ఈ వ్యాధి వచ్చిన యెడల నోటిలో పుండ్లు రావడం చొంగ కారడం, కాళ్లకు డెక్కల మధ్యనపుండ్లు ఏర్పడటం నడవ లేక కుంటుట, సుడి ఆవులు గేదెలు ఈస్క పోవడం (అబార్షన్) అవడం పాల దిగుబడి తగ్గి ఆర్థికంగా రైతులుకు చాలా నష్టం పోవడం జరుగుతుందని తెలిపారు. ఈ టీకాల కార్యక్రమాన్ని మండల ప్రజలు తమ తమ పశువులకు తప్పకుండా ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమం ఈ నెల చివరి వరకు కొన సాగుతున్నదని పశు వైద్యాధికారి డాక్టర్ దుద్‌రామ్ రాథోడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు పెద్దలు కేదారేశ్వర రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సిబ్బంది సౌమ్య స్వామి, విజయ్, గోపాలమిత్రలు అశన్న, గంగన్న, సాయి, జంగు, రైతులు పాల్గొన్నారు.

రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి



నవతెలంగాణ-నార్నూర్

వర్షకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్ వైద్య సిబ్బందికి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు. ముందుగా ఆస్పత్రి పరిసరాలను గదులను మందుల స్టాక్‌లను పరిశీలించారు. అందిస్తున్న వైద్యంపై ఆరా తీశారు. గర్భిణీలు వంద శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగేలా చూడాలని ఆదేశించారు. వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి పూర్తి స్థాయి వైద్యసేవలు అందించేలా కృషి చేయాలని అన్నారు. వారి వెంట డీఎంఓ శ్రీధర్, అడిషనల్ డీఎంహెచ్ఓ శ్రీకాంత్, పీహెచ్‌సీ వైద్యుడు రాంబాబు,హెచ్ఈఓ నాందేవ్, హెల్త్ సూపర్‌వైజర్ చరణ్‌దాస్ వైద్య సిబ్బంది ఉన్నారు.

గూడ్స్ రైలు వ్యాగన్‌లో మంటలు



నవతెలంగాణ-తలమడుగు

జిల్లా కేంద్రం నుంచి మహారాష్ట్ర వైపు బొగ్గు లోడుతో వెళ్తున్న గూడ్స్ రైలులో పొగలు రావడంతో డోర్లి గేటు 21లో సమీప గేటు వద్ద శనివారం గూడ్స్ రైళ్లను నిలిపి మంటలు ఆర్పారు. అందిన సమాచారం మేరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుంచి దాదాపు సమయం 10 గంటలకు బొగ్గులోడు వ్యాగన్లతో బయలుదేరింది. తలమడుగు గేటు నెంబర్ 23 వద్ద కాపాలగా ఉన్న అంజన్ కుమార్ పొగలను గమనించి వెంటనే ఉండం స్టేషన్ మాస్టర్‌కు సమాచారం అందించారు. వెంటనే రైల్వే సమాచారంతో గూడ్స్ రైలును డోర్లి గేటు సమీపాన నిలిపివేశారు. రైల్వే శాఖ అధికారులు అగ్నిమాప శాఖకు సమాచారం అందించడంతో వెంటనే డోర్లి గేటు వద్ద నిలిపి ఉన్న గూడ్స్ రైలులో రెండవ వ్యాగన్‌లో అంటుకున్న మంటలను ఆర్పివేశారు. ప్రమాదం తెలుసుకున్న వెంటనే ఆదిలాబాద్ ఇన్‌చార్జీ స్టేషన్ మాస్టర్ కుమారిజీ మోటార్ సైకిల్‌పై వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. జరిగిన సంఘటనలపై రైల్వే సిబ్బందిని పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఆర్పీఎఫ్ సిబ్బంది కూడా సకాలంలో చేరుకున్నారు. దాదాపు రెండు గంటలు నిలిచిపోయిన గూడ్స్ రైలును అనంతరం మహారాష్ట్ర వైపు బయలుదేరింది. అసలు బొగ్గు వ్యాగన్‌లో మంటలు ఎలా చెలరేగాయనే ప్రశ్న అందరిలోతలెత్తుతోంది.

అమ్మనాన్న జ్ఞాపకార్థం నగదు ప్రోత్సాహకం

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రానికి చెందిన కౌటిక శ్రీనివాస్ అమ్మానాన్న కౌటిక పుష్పబాయి రాజేశ్వర్ జ్ఞాప కార్థం కోసం బోథ్ మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకూ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సదానంద్ చేతులమీదుగా జ్ఞాపకార్థం కోసం ఒక్కొరికి రూ.2వేల చొప్పున సమదర్శిని, అలాగే శివరాజ్, లకు రూ.4వేల నగదు ప్రోత్సాహం అందించారు. అలాగే అమ్మ నాన్న జ్ఞాపకం కోసం మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కుటుంబీకులు కౌటిక పద్మ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎల్ఐసీని ప్రభుత్వం రంగంలోనే కొనసాగించాలి



నవతెలంగాణ-నిర్మల్

- ఘనంగా ముగిసిన ఎల్ఐసీ ఉద్యోగుల 27వ మహాసభలు

కేంద్ర ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా నిరంతర పోరాటాల ద్వారా, చెరగని ప్రజల నమ్మకం ద్వారా ఎల్ఐసీని ప్రభుత్వం రంగంలోనే కొనసాగేలా కాపాడుకుంటామని యూనియన్ జోనల్ ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ అన్నారు. శనివారం ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కరీంనగర్ డివిజన్ 27వ మహాసభలు స్థానిక ఆర్‌కే కన్వెన్షన్‌లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సైనికుల వంటి సభ్యులు కలిగిన మన యూనియన్‌కు ప్రధానంగా రెండు కర్తవ్యాలు ఉన్నాయని అన్నారు. బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేయాలనుకుంటున్న ప్రభుత్వరంగ సంస్థలని కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. అలాగే దేశంలో పెరిగిపోతున్న నియంతృత్వ పోకడలను నిలువరించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ విలువలని మానవత్వ విలువల్ని తుంగలో తొక్కి భారతదేశాన్ని ఒక మత రాజ్యాంగం మార్చడానికి తీవ్ర ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. దీన్ని అందరం ఐక్యంగా ఎదిరించాలని పిలుపునిచ్చారు. జోనల్ అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ పోరాటాల పురిటి గడ్డ అయిన నిర్మల్ లో కేవలం 21 మంది సభ్యులు ఉన్న ఒక చిన్న యూనిట్ ఇంత పెద్ద సభలను ఇంత గొప్పగా నిర్వహించడం అద్భుతమని కొనియాడారు. ఎంతో దూరంలో ఉన్నా సరే వ్యయ ప్రయాసలకోర్చి దాదాపు 270 మంది సభ్యులు, అందులో చాలా ఎక్కువ మంది మహిళ సభ్యులు రావడం ఎంతో స్పూర్తిదాయకమన్నారు. 67 సంవత్సరాలుగా మన యూనియన్ ఆధ్వర్యంలో నిర్మించబడిన ఎల్ఐసీ సంస్థని కూడా ఇంక 100 సంవత్సరాలైనా పటిష్టంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. 73 సంవత్సరాలుగా అనేక తరాల దార్శనికులైన నాయకత్వం చూపిన మార్గంలో దేశంలోని ఇతర కార్మిక సంఘాలన్నిటినీ కలుపుకొని ఐక్యంగా పోరాటమే నేడు మన ముందున్న కర్తవ్యమని అన్నారు.

డివిజనల్ నూతన కార్యవర్గం ఎన్నిక..

అధ్యక్షులుగా జి.రవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శిగా వి.వామన్‌రావు, ఉపాధ్యక్షులుగా ఏ.రామ్మోహన్‌రావు, సంయుక్త కార్యదర్శులుగా ఆర్ రాజేశం, డి సూర్యకళ, పి.బసవేశ్వర్ కోశాధికారిగా ఎం.శ్రీలత ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జోనల్ సంయుక్త కార్యదర్శి జి.తిరుపతయ్య, జోనల్ కోశాధికారి శ్రీనివాసన్, జోనల్ సహాయ కోశాధికారి రాజేష్ సింగ్, బాధ్యులు రమాదేవి, ప్రవీణ్, కృష్ణం రాజేష్, గౌతమ్, సోమేశ్, అశోక్, సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టరేట్ ఎదుట యూఎస్‌పీసీ నిరసన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. యూఎస్‌పీసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. ఇన్ కం టాక్స్ స్లాబులను సవరించి, ఉద్యోగులపై పన్ను భారాన్ని తగ్గించాలని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు సాకారమయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, ప్రతినెలా ఒకటో తారీఖున వేతనాలు చెల్లించాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 317 జీఓ వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని అన్నారు. పీఆర్సీ కమిటీని నియమించి జూలై 1 నుంచి ఐఆర్‌ను ఇవ్వాలని అన్నారు. పాఠశాలల్లో తాత్కాలిక ఉపాధ్యాయులను, పారిశుధ్య కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూఎస్‌పీఎస్‌సీ స్టీరింగ్ కమిటీ నాయకులు ఎ.స్వామి, వి.అశోక్, బి రామేశ్వర్, సుగుణ, పాండురంగ్, శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు గణేష్ రాథోడ్, సి.లక్ష్మణ్ రావ్, భుజంగ్‌రావ్ జిల్లా నాయకులు టి.సూర్య కుమార్, కె.కిష్టన్న, కె.శ్రీనివాస్, సి .విలాస్, ఎం శ్యాం, శివన్న, కె.శంకర్, ఎస్.చిన్నయ్య వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి



నవతెలంగాణ-నార్నూర్

ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడి భావితరాలకు అందించాలని టీఏజీఎస్ రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్ అన్నారు. శుక్రవారం మండలంలోని రుపాపూర్ గ్రామంలో ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరపాలని కోరిన తీరు ఊరు ఊరురా ఆదివాసీ జెండా ఎగరాలనీ, ఆదివాసీ చట్టాలను కాపాడాలని అన్నారు. ప్రభుత్వం ఆదివాసీ గ్రామాలకు విద్యావైద్యం, నీళ్లు, నిధులు, రోడ్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రభుత్వం కొత్త కొత్త చట్టాలను తెచ్చి భూములను కబ్జా చేయాలని చూస్తున్నదని అన్నారు. ఆదివాసులను అడవి నుంచి గెంటేయాలని చూస్తోందని అన్నారు. ఆదివాసీ హక్కులను కాపాడి 1/70 పిసా చట్టం పకడ్బందీగా అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుడ్మేత సొంబాయి, పటేల్ కుడ్మెత శంక్రు, దేవారి రాజారాం, గ్రామపెద్దలు కొరెంగ సకత్ రావ్, సుదర్శన్, టీఏజీఎస్ జిల్లా కార్యదర్శి కొట్నాక్ సక్కు, కుమ్ర విలాస్, పెందోర్ సంతోష్, కుమ్ర సత్యపాల్, ఈశ్ర, సురేష్, దినేష్, నరేష్, ఆనంద్‌రావ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పటేళ్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 14న బీసీ సభ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

- ముఖ్యఅతిథిగా వి.హనుమంతరావు రాక



జిల్లా కేంద్రంలో ఈనెల 14న నిర్వహించే బీసీ సభను కాంగ్రెస్ శ్రేణులు విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత అన్నారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీల ప్రాధాన్యత తెలియజేసేలా, బీసీల్లో చైతన్యాన్ని నింపేందుకు ఈనెల 14వ తేదీన జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ బీసీ సెల్ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ బీసీ సెల్ సమావేశానికి పార్టీ సీనియర్ నాయకులు, వి.హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్టు తెలిపారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికలు వస్తేనే బీసీలు గుర్తుకు వస్తున్నారని అన్నారు. బీసీబంధు పేరిట మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. పథకాల్లో అవినీతి జరుగుతోందని ఎమ్మెల్యేలపై స్వయంగా సీఎం కేసీఆర్ అనుమనించడం, తాజాగా బీసీబంధులో అవినీతి జరుగుతోందని ఎమ్మెల్యే జోగు రామన్న కార్యకర్తలపై అనుమనించడం చూస్తే సీఎంకు ఎమ్మెల్యేలపై, ఎమ్మెల్యేలకు కార్యకర్తలపై భరోసా లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిని ఎండగట్టడంతో పాటు బీసీల్లో చైతన్యాన్ని తీసుకువచ్చేందుకే ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. దీనికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్ని కాంగ్రెస్ పార్టీ అనుబంధ శ్రేణులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, మాజీ ఎంపీటీసీ ఆరె పోచ్చన్న, మాజీ ఉపసర్పంచ్ రాజేశ్వర్, కామ్లే శివాజీ, రాసం కిష్టు ఉన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

నవతెలంగాణ-నిర్మల్

సమ్మె చేసి విరమించిన గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, 3 రోజుల నుంచి విధుల్లోకి తీసుకోకుండా పంచాయతి సెక్రటరీ, సర్పంచ్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వారిపైన చట్ట రిత్య చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ముధోల్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో 26మంది గ్రామపంచాయతీ కార్మికులు గత 34 రోజుల నుంచి సమ్మె చేశారని తెలిపారు. లేబర్ యాక్ట్ ప్రకారం ప్రభుత్వానికి సమ్మె నోటిస్ నిర్మల్ జిల్లాలో డీపీఓ, ఎంపీడీఓకు సమ్మె నోటీస్ ఇచ్చి కార్మికులు సమ్మెకు పోయారని తెలిపారు. ప్రభుత్వంతోనే చర్చలు జరిపి విధుల్లో చేరండని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. సమ్మె విరమించిన గ్రామ పంచాయతీ కార్మికులను పంచాయతీ సెక్రటరీగాని, గ్రామ సర్పంచ్ కానీ విధుల్లోకి తీసుకోమని గ్రామపంచాయతీ తీర్మానం చేసి తొలగించినామని కార్మికులకు చెపుతున్నారని పేర్కొన్నారు. గత కార్మికులను విధుల్లోకి తీసుకోకుండా పోలీసు కేసులు బనాయించడం కార్మికులను మానసికంగా అందులో గురి చేస్తున్నారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు తన ఇష్టానుసారంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. దీనిని నిర్మల్ జిల్లా కమిటీ ఖండిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికులను వీధుల్లోకి తీసుకోవాలని లేబర్ యాక్ట్ ప్రకారం లేని పక్షంలో ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు.

రెండు చోట్ల మట్కా స్థావరాలపై దాడులు

- ముగ్గురి అరెస్ట్ నలుగురిపై కేసు నమోదు
- రూ.4550/- నగదు, మట్కా చిట్టీలు స్వాధీనం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో మట్కా పూర్తిగా రూపుమాపాలని జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నూతనంగా సీసీఎస్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డి సాయినాథ్ శనివారం పట్టణంలో ఒకే సమయంలో పలు చోట్ల మట్కా స్థావరాలపై దాడులు నిర్వహించారు. అందులో భాగంగానే ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని అటెండర్ కాలనీలో మట్కా నిర్వహిస్తున్న సయ్యద్ అలీ భాష ఆటో డ్రైవర్, ఆంజనేయులు మున్సిపల్ డ్రైవర్, ఖలీల్ మట్కా ఏజెంట్‌లపై ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ 3520/- నగదు మట్కా చిట్టీలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖుర్షీద్‌నగర్‌లో మట్కా ఏజెంట్ బాబుఖాన్ మట్కా నిర్వహిస్తుండగా పట్టుకున్నారని తెలిపారు. ఈయన వద్ద నుండి రూ 1030/- నగదు మట్కా చిట్టీలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.



పట్టణంలో బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజే మట్కా నిర్వహిస్తున్న నలుగురిపై కేసు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేసినందుకు జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ ఆపరేషన్‌లో సీసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ న్యాయం చేస్తాం

నవతెలంగాణ-ఖానాపూర్

డబుల్ బెడ్‌రూమ్ అర్హులందరికీ న్యాయం చేస్తానని ఎమ్మెల్యే రేఖా నాయక్ అన్నారు. శనివారం ఖానాపూర్ పట్టణ కుమురం భీమ్ చౌరస్తా వద్ద తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ విషయంలో కొంత అవకతవకలు జరిగినట్టు తమ దృష్టికి రాగా అక్కడున్న ప్రజలతో మాట్లాడి అనర్హులకు ఇల్లు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. కొద్దీ రోజుల నుంచి ఇక్కడే ఉంటున్న ఇతర రాష్ట్రాల వారికి ఇండ్లు వచ్చాయని మొట్టమొదటిగా ఖానాపూర్ వారికి ప్రాధాన్యత కల్పించి తరువాత ఇక్కడే ఉంటున్న ఇతర రాష్ట్రాల వారికి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. వారి వెంట పలువురు మండల ప్రజాప్రతినిధులు నాయకులు ఉన్నారు.

అధైర్యపడొద్దు అండగా ఉంటాం



నవతెలంగాణ-బోథ్

మండలంలోని సొనాల, చింతల్‌బోరి, గ్రామానికి చెందిన కేంద్రే యాదవ్, కుమారుడు నితేష్ అలాగే కౌట(బి) గ్రామానికి చెందిన సింగడి జనార్ధన్‌రెడ్డి, అలాగే ఎట్బేడి నర్సమ్మ, అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే వారి కుటుంబానికి అండగా ఉంటానని బరోసా ఇచ్చారు. అనంతరం ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తేవాలి



నవతెలంగాణ-ముధోల్

కాంగ్రెస్ పార్టీకి పూర్వం వైభవం తేవడానికి కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు విజయకుమార్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లో శనివారం పర్యటించారు. పాత కాంగ్రెస్ కార్యకర్తలను కలిసి పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ముధోల్ నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కోరారు. అలాగే మండల నాయకులు, కార్యకర్తలను కలిసి మనోధైర్యాన్ని పెంపొందించారు. అనంతరం ఇటీవల వివిధ కారణాలతో పలువురు మృతి చెందటంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంగారెడ్డి, నాయకులు రఘునాథ్ పటేల్, నారాయణ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో ప్రతి ఒక్కరికి లబ్ది



నవతెలంగాణ-బోథ్

సీఎంఆర్‌ఎఫ్‌తో ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరుతుందని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీపీ కార్యాలయంలో మండల కేంద్రానికి చెందిన షేక్ గఫూర్‌కు రూ.56వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సీఎంఆర్‌ఎఫ్‌తో ఆస్పత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం నిధులు అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కదం ప్రశాంత్, ఎంపీటీసీ జుగాది రావు, నాయకులు మహిపాల్, విజయ్, ఇఫ్తేకర్ అహ్మద్ పాల్గొన్నారు.

ప్రజల సౌకర్యాలు తీర్చడమే బీఆర్ఎస్ లక్ష్యం



నవతెలంగాణ-లోకేశ్వరం

ప్రజల సమస్యలు తీర్చడమే బీఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్య ఉద్యేశమని మాజీ జడ్పీచైర్మెన్ లోలం శ్యాంసుందర్ అన్నారు. మండలంలోని పిప్రీ గ్రామస్తులకు మంచినీటి సమస్యను తీర్చేందుకు జడ్పీ నిధులను కేటాయించి బోరుబావిని తవ్వించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో కనీస అవసరాలైన తాగునీరు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్స్, తదితరాలకు ప్రభుత్వం నిధులను కేటాయించి అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లలిత భోజన్న, వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, స్థానిక సర్పంచ్ సాయన్న, ఎంపీటీసీ దత్తు పటేల్, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
www.navatelangana.com
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్

ఆదివారం 13 ఆగస్టు 2023

అగ్రి ఎంప్లాయిస్ అసోషియేషన్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు(టి) నియోజకవర్గంలో వివిధ కంపెనీలలో పని చేస్తున్న సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్స్‌లలో పని చేస్తున్న అగ్రి ఉద్యోగులు శనివారం నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సుమారు 80 మంది సభ్యుల సమక్షంలో ఈ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మేకల సంతోష్, ఉపాధ్యక్షులుగా పందిర్ల అనిల్, ప్రధాన కార్యదర్శిగా బి.రాకేష్, సంయుక్త కార్యదర్శిగా ఎస్.మహేష్, కోశాధికారిగా డి.వెంకటేష్, సభ్యులుగా ఉప్రె కిరణ్, కోట రాజన్న, నితేశ్వర్, పురుషోత్తం, సాయికుమార్‌లను ఎన్నుకున్నారు. వ్యవసాయరంగంలో 365 రోజులు పని చేస్తున్న తమకు అనుకోని ప్రమాదం జరిగితే ఎలాంటి పరిహారం ఇవ్వడం లేదని ఈ సందర్భంగా అధ్యక్షులు మేకల సంతోష్ అన్నారు. ప్రభుత్వం తరపున పరిహారం చెల్లించడంతో పాటు ప్రతీ ఉద్యోగికి లేబర్ ఇన్సూరెన్స్, ఉద్యోగ భద్రత కల్పించడం ఈ అసోషియేషన్ లక్ష్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన అగ్రి ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను పరిశీలించాలి

నవతెలంగాణ-నస్పూర్

గనుల వారీగా పెండింగ్లో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం పర్సనల్ అరవిందరావు పేర్కొన్నారు. సంక్షేమ అధికారులతో డీజీఎం శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరవిందరావు మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగుల క్యాడర్ స్కీంకు సంబంధించిన అంశాలను ఉద్యోగులకు తెలియజేస్తూ, డిపెండెంట్ ఎంప్లాయిమెంట్‌కు సంబంధించిన అంశములను, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల ఖాతాలను ఫార్మర్ లేదా సర్వైవర్ ఖాతాలుగా చేసుకోవడానికి ఉద్యోగస్తులకు తగిన సూచనలను సంక్షేమ అధికారులు సూచిస్తూ ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీవై పీఎంలు రాజేశ్వర రావు, వి.దేవేందర్‌రెడ్డి, పాలకుర్తి రాజు, సంక్షేమ అధికారులు సునీల్, రణదీప్ గౌడ్, గౌస్ పాషా, సంతస్, పాల్ సజన్, అజ్మీర రమేష్, సీనియర్ లా ఆఫీసర్ ప్రబంధిత పాల్గొన్నారు.

స్థలం కేటాయించేందుకు ఎమ్మెల్యే హామీ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘ భవనానికి స్థలం కేటాయించేందుకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు హామీ ఇచ్చినట్టు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ తెలిపారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్మికులతో కలిసి ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాంకిడి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం భవనానికి స్థలం కేటాయింపు కోసం ఎమ్మెల్యే హామీ ఇచ్చారని అన్నారు. మండలంలో 150 మంది భవన నిర్మాణ కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. వారందరికీ ఈ నిర్ణయం ఎంతో మేలు చేస్తుందన్నారు. కార్మికులంతా ఒకచోట కూడి తమ సమస్యలు చర్చించుకోవడానికి పనిచేస్తుందని తెలిపారు. భవన నిర్మాణ స్థలం మంజూరు కోసం హామీ ఇచ్చిన ఎమ్మెల్యేకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవనిర్మాణ కార్మిక సంఘం వాంకిడి మండల అధ్యక్షులు నాగుల రవి, కార్యదర్శులు చీదురాళ్ల రాములు, ఉపాధ్యక్షుడు బండు, కోశాధికారి సంజీవ్, నానాజి, పోచయ్య, శ్రీనివాస్, చందు, మల్లేష్, రాము పాల్గొన్నారు.

హెల్త్ క్యాంప్ పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ-దండేపల్లి

మంచిర్యాలకు చెందిన శ్రీహర్ష విద్యా సంస్థల అధినేత, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భుమేష్ శ్రీ హర్ష డిగ్రీ కాలేజీలో నిర్వహించబోయే హెల్త్ క్యాంప్‌కు సంబంధించిన గోడప్రతులను శనివారం తాళ్లపేటలో గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాలలోని మెడిలైఫ్, హైదరాబాద్‌కు చెందిన కిమ్స్, సన్ సైన్ హాస్పిటల్ వారి సహకారంతో శ్రీహర్ష డిగ్రీ కాలేజీలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని మండల ప్రజలు ఈ ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తారని అన్నారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు క్యాంపు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, నాయకులు ఇప్ప రమేష్, జనార్ధన్, పాల్గొన్నారు.

తేలికుల సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా నియామకం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



అఖిల గాండ్ల తేలికుల సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడుగా జిల్లా అధ్యక్షుడు హిప్రే సందీప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అఖిల గాండ్ల తెలికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిక్కుమల్ల రాంచందర్‌రావు అధ్యక్షతన జరిగిన అఖిల గాండ్ల తెలికుల రాష్ట్ర స్థాయి సమావేశంలో జిల్లాకు చెందిన హిప్రే సందీప్‌ని రాష్ట్ర యువజన అధ్యక్షులుగా నియమించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గాండ్ల తెలికులను ఐక్యం చేసి కుల సంఘ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

రెండవ విడత గొర్రెల పంపిణీ చేయాలి



నవతెలంగాణ-దండేపల్లి

రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని త్వరగా పూర్తిచేయాలని దండేపల్లి వెంకటేశ్వర గొర్రెల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షుడు అల్లంల కుమారస్వామి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సంఘ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన టిఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని హట్ట హాసంగా ప్రారంభించి రెండో విడత లబ్దిదారులకు మొండి చేయి చూపిందని విమర్శించారు. మళ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడడంతో ప్రభుత్వం మంజూరు చేస్తుందో చేయదని లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని అన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ కొరకు డీడీలు చెల్లించి ఏళ్లు గడుస్తున్న ఇంకా పంపిణీ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి అన్ని గ్రామాలకు రెండవ విడత గొర్రెలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి గోట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గడ్డి తిరుపతి, సభ్యులు రాంపల్లి మహేష్, గొట్ల శ్రీధర్, మల్లేష్, సత్తన్నలు పాల్గొన్నారు.

గృహలక్ష్మిలబ్ధిదారుల క్షేత్రస్థాయి పరిశీలన

నవతెలంగాణ-తాండూర్

లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్రస్థాయిలో పరిశీలించినట్టు ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని తాండూర్, కిష్టంపేట గ్రామ పంచాయతీ లలో గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల నివాస స్థలాలను పరిశీలించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని ఆయన తెలిపారు. ఆయన వెంట తాండూర్ పంచాయితీ సెక్రెటరీ తపాస్ కుమార్, కిష్టంపేట సెక్రెటరీ చంద్రమౌళి ఉన్నారు. వజ్రోత్సవాలను పురస్కరించుకుని తాండూర్ డంపింగ్ యార్డ్ లో 500 మొక్కలు నాటే కార్యక్రమమును పరిశీలించారు.

సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఈ నెల 27వ తేదీన కాగజ్‌నగర్ పట్టణంలోని సంతోష్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే సీఐటీయూ ప్రధమ మహాసభలు విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేశ్ కోరారు. సీఐటీయూ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను చర్చించి భవిష్యత్తు ఉద్యమాలను రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలకు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర నాయకులు రమ, మధు మహాసభలకు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల ఓదెలు, జిల్లా కార్యదర్శి రాజేందర్ పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : వివిధ కార్మిక సంఘాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్ల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న ఏకైక సంస్థ సీఐటీయూ అని, ఈ నెల 17వ తేదీన ఆసిఫాబాద్ జిల్లాకేంద్రంలో మైనార్టీ ఫంక్షన్‌హాలులో నిర్వహించనున్నట్టు సీఐటీయూ జిల్లా నాయకుడు వెలిశాల కృష్ణమాచారి అన్నారు. శనివారం మండలకేంద్రంలో గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సమావేశంలో గత కాలంలో నిర్వహించిన సమావేశాల్లో జరిగిన నిర్ణయాలపై సమీక్ష సమావేశం, భవిష్యత్ కార్యాచరణపై చర్చ జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని దినసరి, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

2వ ఏఎన్ఎంలను క్రమబద్దీకరించాలి



నవతెలంగాణ-చెన్నూర్

2వ ఏఎన్ఎంలను రేగ్యూలరైజ్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు మేకల దాసు డిమాండ్ చేశారు. శనివారం పట్టణ కేంద్రంలో 2వ ఏఎన్ఎం లు చేపట్టిన వంటావార్పు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 2007లో డీఎస్సీకి ఎంపికైన వారితో సమానంగా, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఈ మధ్యలో విడుదల చేసిన రాతపరీక్షను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 55 నుంచి 60 సంవత్సరాలు పైబడిన వయస్సు వారు చాలా మంది వున్నందున పరిక్షలు రద్దు చేయాలని, విడతల వారిగా అందరిని రేగ్యూలైజేషన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నెన్నెల సమ్మయ్య, ఏఐటీయూసీ నాయకులు లింగం రవి, సుంకరి చందు, 2వ ఏఎన్ఎంలు స్వరూపారాణి, పుష్పారాణి, శోభారాణి, గాయత్రి పాల్గొన్నారు.

జన్నారం : ఎన్నో సంవత్సరాలనుండి చాలీచాలని వేతనాలతో వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న రెండవ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో సెకండ్ ఏఎన్ఎంలుగా సేవలు అందిస్తున్న రెండవ ఏఎన్ఎంలను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని అన్నారు. అంతేకాకుండా ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోకల సరస్వతి, కౌన్సిల్ నెంబర్ జేకప రాణి, మహిళా కార్యవర్గ సభ్యురాలు దుర్గం లక్ష్మీ , కలిందర్ అలీ ఖాన్, ఎస్కె అబ్దుల్లా, దాసరి తిరుపతి, మామిడి విజయ్, తిరుపతి పాల్గొన్నారు.

నాన్ టీచింగ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నస్పూర్



కేజీబీవీ, మోడల్ అర్బన్ రెసిడెన్సీ స్కూల్స్ నాన్ టీచింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అడ్మినిస్ట్రేటివ్ అధికారికి మెమోరండాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల కేజీబీవీ, యూఆర్ఎస్ వర్కర్స్ యనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గీతా మాట్లాడుతూ నాన్ టీచింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. అదనపు ఏఎన్ఎంలను భర్తీ చేయాలనీ, వారికి మూడు రాత్రి డ్యూటీలు రద్దు చేయాలనీ పేర్కొన్నారు. మోడల్ స్కూల్ వర్కర్స్‌కి ప్రతి నెల జీతాలు ఇవ్వాలని,పెండింగ్ జీతాలు ఇవ్వాలని, జీఓ 60 ప్రకారం కనీస వేతనం రూ. 27500 వేలు ఇవ్వాలనీ అన్నారు. ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు రూ.20 లక్షలు ఇవ్వాలని, అకౌంటెంట్‌లకు టీఏ, డీఏ ఇవ్వాలని, ఆకరణంగా తొలిగించిన వర్కర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, అప్ గ్రేడ్ అయినా కాలేజీలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు తోకలతిరుపతి, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) జిల్లా కార్యదర్శి బ్రహ్మానందం, మల్లన్న, అరుణ, శ్రీలత, మోడల్ స్కూల్ శారదా, మనోహరి, అనం శ్వేతా, స్వరూప, సాయికుమార్, శేకుంతల పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-దండేపల్లి

కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీ కోకిరాల ప్రేమ్ సాగర్ రావు శనివారం మండలంలో పర్యటించారు. ఇటీవలే వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. రంగంపల్లి గ్రామానికి చెందిన అల్లంల లచ్చన్న, పెద్దపేట గ్రామానికి చెందిన రామనబోయిన లక్ష్మి, దొంతమల్ల హనుమంతుల, దండేపల్లికి చెందిన మాజీ ఎంపీపీ గుర్రం సత్తయ్యల కుటుంబాలను ఆయన పరామర్శించి వారి కుటుంబాలకు కొక్కిరాల రఘుపతిరావు ట్రస్టు ద్వారా కుటుంబానికి రూ.ఐదు వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. పార్టీ కార్యకర్త జంగం రాజనర్సు పక్షవాతంతో బాధపడుతుండగా ఆయనను పరామర్శించి రూ.ఐదు వేల ఆర్థిక సహాయం అందజేశారు. తాలపేటకు చెందిన సందుల శశాంక్ ఇటీవల మతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలా అండగా ఉంటామని అన్నారు. రెబ్బెనపల్లి సర్పంచ్ కందుల కళ్యాణి అనారోగ్యానికి గురికాగా ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని రాబోయే ఎన్నికలకు కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు, అక్కల వెంకటేశ్వర్లు, కంది సతీష్, ఎంపీటీసీలు ముత్యాల శ్రీనివాస్, బొడ్డు కమలాకర్, వనపర్తి మాలిక, తోట మోహన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల దుర్గాప్రసాద్, మాజీ ఎంపీపీ అక్కల శకుంతల నాయకులు చీటీ సత్యం రావు, అల్లం సత్తన్న, లచ్చయ్య, సదానందం, రామయ్య, లింగారావు, జంగు, నిహాల్, బోలిశెట్టి లక్ష్మీనారాయణ, సత్తన్న గోపాల్, మురళి, నెల్కి సుభాష్, రాయలింగు పాల్గొన్నారు.

తీరనున్న ప్రజల కష్టాలు

- లింగన్నపేట బ్రిడ్జి నిర్మాణానికి రూ.4 కోట్ల నిధులు మంజూరు

నవతెలంగాణ-కోటపల్లి

మండలంలోని లింగన్నపేట, ఎదుల బంధం, సిర్సా, రొయ్యలపల్లి, ఆలుగామా, జనగామ, సూపాక, వెంచపల్లి గ్రామాల ప్రజల కష్టాలు తిరనున్నయి. చిన్న చినుకు పడితే వాహన రాకపోకలకు ఇబ్బందులు పడుతూ స్తంభింప చేసే లింగణపేట కల్వర్టుపై బ్రిడ్జి నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.4 కోట్లు మంజూరు చేసింది. చెన్నూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే బాల్క సుమన్ నిధులు మంజూరు అయినట్టు ప్రకటించారు. దీంతో అటు వైపు ఉన్న గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఏండ్లు తరబడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యేగా గెలిచిన 4 సంవత్సరాలలో ఎదుల బంధం వాగుపై బ్రిడ్జిని ఇప్పుడు లింగన్నపేట బ్రిడ్జిని నిర్మిస్తూ ప్రజల కష్టాలను తీరనున్నాయి. అత్యవసర సమయాల్లో ఈ ఎదుల బంధం వాగు, లింగన్నపేట దగ్గరి కల్వర్టు ప్రజలకు తీవ్ర ఇబ్బందిని కలిగించేవి. ఉపాధ్యాయులు పాఠశాలలకు రావాలంటే వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతూ సమయానికి పాఠశాలలకు రాక విద్యార్థులు ఉపాధ్యాయులు వచ్చేవరకు బయట అడుకునేవారు. ఇలాంటి కష్టాలు త్వరలో ఈ



లింగన్న పేట బ్రిడ్జితో తిరనున్నాయి.

ప్రజల కష్టాలను తీర్చే నాయకుడు

గట్టు లక్ష్మణ్ గౌడ్, జనగామ సర్పంచ్



నా 30 యేండ్ల రాజకీయ జీవితంలో ప్రజల కష్టాలు ఇంత త్వరగా నెరవేర్చిన నాయాకున్ని చూడలేదు. మాటలు చెప్పి తప్పించుకునే నాయకులను చూసాను తప్ప పట్టుబట్టి ప్రజల కష్టాలను నెరవేర్చిన నాయకున్ని ఎమ్మెల్యే బాల్క సుమన్ మాత్రమే చూస్తున్న రాబోయే ఎన్నికల్లో కూడా బారి మెజారిటీ తో గెలిపించుకునే మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటాం.

ఇంత కాలం ఎవరు పట్టించుకోలేదు

కుమ్మరి వెంకట్, ఆలుగామా గ్రామం



గత ప్రభుత్వాలు ఎన్నికలు వస్తె తప్ప ఊరిలోకి వచ్చేవారు కాదు. ప్రజల కష్టాలు పట్టించుకొనే వారు కాదు. అలాంటిది ఎమ్మెల్యే బాల్క సుమన్ గెలిచిన అప్పటినుండి నియోజక వర్గానికి ముఖ్యంగా కోటపల్లి మండలానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులను తీసుకొస్తూ ప్రజల కష్టాలను తిరుస్తున్నడు. ఇన్ని సంవత్సరాలలో జరగని అభివృద్ధి గత 5 సంవత్సరాల కాలంలో జరిగినందుకు మా మండల ప్రజలు ఎమ్మెల్యే బాల్క సుమన్‌కి రుణపడి ఉంటాము.

కార్మికుల కాలనీలపై పట్టింపేది..?

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని కార్మికుల కాలనీలపై అధికారులకు పట్టింపు లేదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి గోదారి భాగ్యరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని సివిల్ అధికారులు కార్మిక కాలనీలలో ఫాగింగ్ చేయకపోవడం వలన దోమలు ఎక్కువగా పెరుగుతున్నాయని, ఫలితంగా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నదని విమర్శించారు. ఎస్ఆర్పీ-3 గని ప్రజాభిసేకరణలో భాగంగా గనికి వచ్చే మార్గంలో వీధిలైట్లు, రోడ్లు బాగు చేస్తామని చెప్పిన యాజమాన్యం ఇంతవరకు కనీసం లైట్లు కూడా పెట్టించలేదని అన్నారు.

మండలంలో స్వచ్ఛ సర్వేక్షన్ బృందం పర్యటన

నవతెలంగాణ-దండేపల్లి

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023లో కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని మేదరిపేట, తాల్లపెట్, నాగదముద్రం, నాంబాల, గూడెం గ్రామాలలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ కేంద్ర బృందం సభ్యులు పర్యటించారు. మండల నాయకులు, అధికారులు వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బృంద సభ్యులు ఆయా పంచాయతీల పరిధిలోని పారిశుధ్యం, వార సంత నిర్వహణ, అంగన్‌వాడీ కేంద్రాలు, డ్రైనేజీ డంపింగ్ యార్డ్, మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు పరిశీలించారు. అనంతరం మొక్కలు నాటి సమీక్షించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షన్ బృంద సభ్యులు గాండ్ల సునీల్ కుమార్, సునీల్ గౌడ్, నవీన్, రాకేష్ పాల్గొన్నారు.

పద్మశాలి ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-హాజీపూర్

కోరుట్లలో నిర్వహించే పద్మశాలి ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చిలగాని సుదర్శన్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో ప్రధాన కార్యదర్శి ఆవిడపు వెంకటేశం, ఉపాధ్యక్షులు చెలిమల అంజయ్యలతో కలిసి చలో కోరుట్ల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ బీసీలలో అత్యధిక జనాభా కలిగిన పద్మశాలిలకు గుర్తింపు, గౌరవం, సమన్యాయం దక్కడం లేదనీ పేర్కొన్నారు. ఇంతా జనాభా వున్న కానీ ఒక్కరూ కూడా శాసన సభలో లేరన్నారు. ఉత్తర తెలంగాణలో అత్యధికంగా ఉన్న వారందిరిని సంఘటితం చేయడానికే చలో కోరుట్లకు పిలుపునిచ్చామని తెలిపారు. పద్మశాలిలకు రాజ్యాధికారం కోసం చేపట్టిన నేటి రాజకీయ యుద్ధ భేరీలో పద్మశాలీలు కుటుంబాలతో కలిసి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా రంగనాథన్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో చైర్మన్ కనక యాదవ రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంగనాథన్ గ్రంథాలయాల అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. పాఠకులకు లైబ్రరీ సేవలు ఎప్పుడు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత గ్రంథాలయాల అభివృద్ధి ఎంతగానో కృషి చేశారన్నారు. పాఠకుల సౌకర్యం లక్ష్యంగా గ్రంథాలయాలు పనిచేస్తున్నాయన్నారు. అనంతరం జిల్లా మండల శాఖ గ్రంథాలయంలో పనిచేస్తున్న లైబ్రరీయన్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైబ్రెరియన్స్ కే.ప్రవీణ, టి.సదానందం, యు.వేంకటరామణ, జి.సతిదేవి, రామయ్య, సలీం పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-కాగజ్‌నగర్

గ్రూప్ -2 అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ శాంతియుత నిరసనను అడ్డుకునే ప్రయత్నంలో ఆయనను గృహ నిర్బంధం చేయడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం కాగజ్‌నగర్‌లో బీఎస్పీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పార్టీ సిర్పూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి అర్షద్‌హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి, మాజీ జెడ్పీ చైర్మన్ సిడం గణపతి మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో ఈ ప్రభుత్వం చెలగాటమాడుతోందని అన్నారు. ఒకేసారి పరీక్షలు నిర్వహించడం ద్వారా అభ్యర్థులు ఒత్తిడికి గురై ఆత్మహత్యల బాట పడుతున్నారని అన్నారు. గృహ నిర్బంధం చేసిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నక్క మనోహర్, పిల్లల తిరుపతి పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుని నియామకం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షునిగా వలపదాసు రమేష్‌ను నియమించినట్లు మోర్చా జిల్లా అధ్యక్షులు చప్పిడి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు శనివారం రమేష్‌కు నియామకపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు గోలెం వెంకటేష్, పార్టీ సంఘటన మంత్రి జక్కుం తిరుపతి, నాయకులు రావుల నరేష్ పాల్గొన్నారు.

ప్రొఫెసర్ హరి నరికే ఆశయ సాధనకు కృషి చేద్దాం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



సాహిత్యం ద్వారా సమాజాన్ని జాగృతం చేసి, బహుజన చైతన్యానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే విద్యాపీఠం పూణే ప్రొఫెసర్ హరి నరికే అని మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రొఫెసర్ హరి నరకే సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. ఆయన బాటలో నడిచి వారి సాహిత్యాన్ని వీలైనంతమందికి ఉచితంగా అందించడానికి సంఘం కృషి చేస్తుందన్నారు. సాహిత్యం ద్వారానే పూలే దంపతుల ఆశయ సాధనతో పాటు, బహుజన కులాల ఐక్యత, సామాజిక న్యాయం, రాజ్యాధికారం దిశగా అడుగులు వేయగలుగుతామని అన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బోథ్



మండలంలోని చింతల్‌బోరి, గ్రామానికి చెందిన నితేష్ యాదవ్, అలాగే కౌటా(బి) గ్రామానికి చెందిన సింగడి జనార్ధన్ రెడ్డి, ఎట్టేడి నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం నియోజకవర్గ నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్ జాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే వారి కుటుంబానికి అండగా ఉంటానని బరోసా ఇచ్చారు. అనంతరం ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-సారంగాపూర్

అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎఎంసీ చైర్మెన్ ఆశిత శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం గ్రామ సర్పంచ్ లక్ష్మణ్‌తో కలిసి మండలంలోని వంజార్ గ్రామంలో రెండో విడత మంజూరైన గొర్రెలు 12 యూనిట్లను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహాన్ని అందిపుచ్చుకొని కుర్మ, యాదవులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ హరీశ్, ఆత్మ డైరెక్టర్ మహేష్ యాదవ్, అడెల్లి ఆలయ డైరెక్టర్ సత్యపాల్ రెడ్డి, పశువైద్యదికారులు ముక్తార్, జనిల్ గొల్ల కుర్మలు పాల్గొన్నారు.

నిర్మల్ బస్టాండ్‌లో బస్ ట్రాకింగ్‌కు శ్రీకారం



నవతెలంగాణ-నిర్మల్

టీఎస్‌ఆర్టీసీలో శనివారం హైదరాబాద్‌లోని బస్ భవన్ వేదికగా మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ వెహికిల్ ట్రాకింగ్ విధానాన్ని ప్రవేశ పెట్టారు. కాగా నిర్మల్ బస్టాండ్‌లో బస్ ట్రాకింగ్‌కు శ్రీకారం చుట్టినట్టు డిపో మేనేజర్ సాయన్న తెలిపారు. బస్టాండ్‌లో స్క్రీన్ ఏర్పాటు చేసి ప్రయాణికులకు అవగాహన కలిపించారు. దీని వలన మనం మన పిల్లలని దూర ప్రాంతాలకు పంపించిన, మనం వెళ్లే బస్సు ఎక్కడుందో ఎవరిని అడగకుండానే అరచేతిలో ఫోన్ ద్వారా తెలిసుకోవచ్చని డిపో తెలిపారు. ఆన్‌డ్రైడ్ ఫోన్‌లు ఉన్నవారందరు ప్లేస్ స్టోర్స్‌లో టీఎస్‌ఆర్టీసీగమ్యం యాప్ డౌన్ లోడ్ చేసుకుని ఎక్కిన బస్సు నెంబర్ ఆధారంగా లేదా ఓపీఆర్ఎస్ నెంబర్ ఆధారంగా లేదా ఎక్కాల్సిన ఊరు పేరు దిగాల్సిన ఊరు పేరు సెర్చ్ చేస్తే మన బస్సు ఎక్కడుందో ఎంత సమయం వరకు వస్తుందో, బస్ ఎంత స్పీడ్‌లో వస్తుందో బ్రేక్ డౌన్ అయిందో అంతా చుసుకోవచ్చని తెలిపారు. అనంతరం సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణించే ప్రయాణికుల కొరకు జీవా వాటర్ బాటళ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో భైంసా డిపో మేనేజర్ అమృత అసిస్టెంట్ మేనేజర్లు ఐ.రాజశేఖర్, శ్రీకర్, స్టేషన్ మేనేజర్ జీఎస్.నారాయణ, కంట్రోలర్లు జావీద్, కే.ఎం.రెడ్డి, ఉద్యోగులు ప్రయాణికులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-నార్నూర్

ఆర్థిక సాయం అందజేసి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తన ఉదారత చాటుకున్నాడు. ఇటీవల మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన జాదవ్ గణేష్ వారం రోజుల కింద ఆకస్మికంగా మృతి చెందడంతో శనివారం కుటుంబ సభ్యులకు ఖంపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చౌహాన్ శ్రీనివాస్ రూ.10వేలను అందించి ఉదారత చాటుకున్నారు. ముందుగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆసరా లేని వారి కుటుంబానికి ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. వారి వెంట వైస్ ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర్, యూత్ సభ్యులు ఫడ్ రవీందర్, గోపాల్ ఇరాళ్లే, ఉపాధ్యాయులు జాదవ్ సంతోష్, చౌహాన్ సంజీవ్, రాథోడ్ రామేశ్వర్, రాథోడ్ రవీందర్, గ్రామస్తులు రాథోడ్ రమేష్, విద్యారాణి, పరమేశ్వర్ ఉన్నారు.

మాణిక్‌రావు ఠాక్రేను కలిసిన శ్రీహరిరావు



నవతెలంగాణ-నిర్మల్

నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన కూచాడి శ్రీహరిరావు శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జీ మాణిక్ రావ్ ఠాక్రే, ఏఐసీసీ ఇన్‌చార్జీ సెక్రటరీ, జిల్లా ఇన్‌చార్జీ పీసీ విష్ణునాథ్, ఏఐసీసీ ఇన్‌చార్జీ సెక్రటరీ రోహిత్ చౌదరి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. వచ్చే ఎన్నికల్లో నాయకులు కష్టపడి నిర్మల్ జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని వారు సూచించారు. ఇందులో జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మెన్ దశరథ రాజేశ్వర్, నాయకులు అర్జుమాన్ అలీ పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గజిటెట్ నెంబర్-1 పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి గేడం కేశవ్ యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న లక్నోలో ఆవిర్భవించి విద్యార్థుల హక్కులు కోసం నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నగరం అశోక్, సునీత్ కుమార్, భిక్కు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



నవతెలంగాణ-నస్పూర్

క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక ధృఢత్వం పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం మండలంలోని శ్రీరాంపూర్ కాలనీ ప్రాంతంలో గల ప్రగతి స్టేడియంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి.రాహుల్, సబావత్ మోతిలాల్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావులతో కలిసి ప్రభుత్వ అధికారులకు నిర్వహించిన ఐడీఓసీ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనునిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడం కోసం అహర్నిశలు విధులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇటీవల జిల్లాలో నెలకొన్న వరద పరిస్థితులలో అధికారులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ విశిష్ట సేవలు అందించారని అన్నారు. మానసిక ఒత్తిడి, పని ఒత్తిడి నుంచి బయటపడేందుకు ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని అన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యం కలిగి ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో స్ఫూర్తినిచ్చే చలనచిత్ర ప్రదర్శన

విద్యార్థుల్లో జాతీయ స్ఫూర్తిని పెంపొందించే విధంగా గాంధీ చిత్రాన్ని ఈనెల 14 నుంచి 24వ తేదీ వరకు జిల్లాలోని థియేటర్లలో ఉచితంగా ప్రదర్శించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర ప్రదర్శన జరుగుతుందని అన్నారు. విద్యార్థులను థియేటర్‌ల వద్దకు ఉచితంగా తీసుకెళ్లి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో పోరాడిన జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్రను తెలియజేసే గాంధీ చిత్రాన్ని విద్యార్థులకు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు కూడా వీక్షించే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. 14న ఉదయం 8 నుంచి 11.30 గంటల వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. 15న స్వాతంత్ర్య దినోత్సవం, 20న ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదని తెలిపారు. 16 నుంచి 24వ తేదీ వరకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

అందుబాటులో వైద్యం అందేలా బస్తీ దవాఖానాలు : చైర్మెన్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని న్యూహౌసింగ్ బోర్డ్‌లో నూతనంగా నిర్మించిన బస్తి దవాఖాన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో శనివారం పనుల పురోగతిని ఆయన పర్యవేక్షించారు. నిర్దేశిత సమయంలో పూర్తిస్థాయిలో పనులు జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ వైద్య రంగంలో నూతన సంస్కరణలను అమలు చేస్తూ పేదల ఇబ్బందులను ప్రభుత్వం దూరం చేస్తోందని అన్నారు. బస్తీ దవాఖానాలు నిర్మించడం ద్వారా స్థానికులకు నాణ్యమైన వైద్యం అందించవచ్చని తెలిపారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా బస్తీ దవాఖానాలను నిర్మిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇదివరకు జనసాంద్రత కలిగిన కాలోనీలకు అనుగుణంగా వైద్య సేవలను మరింత దరికి చేరుస్తూ, బంగారు గూడ, కేఆర్‌కే కాలనీలో బస్తి దవాఖానాలను ప్రారంభించారని అన్నారు. ప్రజలకు ఎంతగానో సేవలందిస్తూ మంచి ఆదరణ పొందుతున్న అన్నారు. సర్కారు దవాఖానాల్లో నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పవన్ నాయక్, ఏఈ అరుణ్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని కరుణాకర్‌రెడ్డి ఫంక్షన్ హాల్లో శనివారం ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు దండు సాయన్న, ఉపాధ్యక్షులు రాథోడ్ జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా గొడిసారం లింగం, కోశాధికారిగా మాకునూరి సతీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంద్భంగా అధ్యక్షులు సాయన్న మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సమాజానికి అందుబాటులో ఉండి వారి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంజ ఆశన్న, భూక్య కిషన్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి బేర రమేష్, మండల నాయకులు పాల్గొన్నారు.

నూతన ఎఫ్‌సీఐ సభ్యునికి సన్మానం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

నూతనంగా ఎఫ్‌సీఐ జాతీయ సభ్యునిగా నియమింపబడిన దిక్షిత్‌రావు పటేల్‌ను శనివారం లక్ష్మణచాంద మండల జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్, డీఆర్డీఓ ఏపీడీ ఓస ప్రసాద్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన గోదాంల నిర్మాణం గురించి, ఆహార భద్రత పథకం నిర్వహణలో ఇబ్బందుల గురించి, జెడ్పీటీసీ ఎఫ్‌సీఐ సభ్యునికి తెలిపారు. ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. మండలంలో సమస్యలు గురించి తన దృష్టికి వస్తే త్వరగా పరిష్కారం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు జహీర్, వర్మ పాల్గొన్నారు.

బోదకాల వ్యాధిని అరికట్టాలి

నవతెలంగాణ-సిర్పూర్(టి)

బోదకాల వ్యాధిని నిరోదించాలని ప్రభుత్వం ప్రతి ఒక్కరికి మాత్రలు ఇవ్వాలనే ఉత్తర్వుల మేరకు మాత్రలు పంపిణీ చేస్తున్నట్టు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ సుధాకర్ నాయక్ అన్నారు. శనివారం మండలంలోని వసతిగృహాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో బోదకాల నివారణ మాత్రలు విద్యార్థులకు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోదకాల నివారణ మాత్రలు కాకుండా విద్యార్థులకు ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చిన వైద్యులకు తెలియజేయాలని, వర్షాకాలం సీజన్‌లో వసతిగృహం, పాఠశాలల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చిన వెంటనే స్పందించాలన్నారు. బోదకాల నివారణ కొరకు ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అమలుచేస్తుందని, ప్రతి ఒక్కరు భాగస్వాములై బోదకాల వ్యాధి రాకుండా చూడాలన్నారు. ఆయన వెంట లోనవెల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పలువురు ఇతర పార్టీల నాయకులు పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పరిపాలనలో విఫలమైందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిలో ప్రదీప్, క్రుపల్, హరీష్, శ్రీనివాస్, జీవన్, గణపతి, సాయిరాజ్, జీవన్ కుమార్, దత్తు, సునీల్, శేకర్, హరీష్, కిరణ్, లక్ష్మణ్, జీలనిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ. జిల్లా అధ్యక్షులు ఎండి. ఆసిఫ్, కాంగ్రెస్ నాయకులు శివరాం నాయక్, మండల అధ్యక్షులు మసాదే చరణ్ పాల్గొన్నారు.

డీసీఆర్బీ నూతన డీఎస్పీగా సీహెచ్ శ్రీనివాస్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



డీసీఆర్బీ నూతన డీఎస్పీగా సీహెచ్ శ్రీనివాస్‌కు బాధ్యతలు కల్పిస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి బాధ్యతలు స్వీకరించారు. 2014 సంవత్సరంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో సంవత్సరం కాలం పాటు ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహించారు. 2021 సంవత్సరంలో కిషన్‌సింగ్ డీఎస్పీ బదిలీతో ఖాళీగా ఉన్న స్థానంలో సీహెచ్ శ్రీనివాస్‌కు డీఎస్పీగా బాధ్యతలు అప్పగించారు.

నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-ఉట్నూర్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి మడావి గణేష్ అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య 88వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం స్థానికంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానం వల్ల నష్టమేనన్నారు. నిరంతరంగా విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలు చేస్తూ వస్తున్నామని అన్నారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, భారతమాతను బానిస సంకెళ్ల నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థుల విప్లవకారుల బలిదానం చేసిన చరిత్ర కలిగిన దేశంలోనే ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ సంఘం జిల్లా నాయకులు దత్తు, బాలాజీ, దుందేరావు, యశ్వంత్, మనోజ్, జగన్మోహన్, శ్యాంరావు, తుకారాం, అనిల్, మహేష్, విద్యార్థులు ఉన్నారు.

వంతెన నిర్మాణానికి నిధులు మంజూరుపై హర్షం

నవతెలంగాణ-లోకేశ్వరం

మండలంలోని హవర్గ అర్లి వంతెన నిర్మాణానికి తెలంగాణ ప్రభుతం రూ.45కోట్లు మంజూరు చేస్తు జీఓను విడుదల చేసిందని త్వరలో మండలవాసుల కష్టాలు తీరనున్నాయని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. దీంతో శనివారం సీఎం కేసీఆర్, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న వంతెన నిర్మాణ పనులకు నిధులు మంజూరుకావడంతో మండలవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ లోలం శ్యామ్ సుందర్, ఎంపీపీ లలిత భోజన్న, పీఏసీఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు, వైస్ ఎంపీపీ నారాయణ రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరపే శ్యామ్ సుందర్, సర్పంచులు వెంకట్‌రావు, సౌజన్య కపిల్, భుజంగ్‌రావు, ముత్త గౌడ్, సాయన్న, ఎంపీటీసీలు సాయరెడ్డి, పోతన్న, దత్తు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో మారథాన్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని డీఎంహెచ్‌ఓ నరేందర్ రాథోడ్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఏర్పాటు చేసిన మారథాన్‌ను ఆయన ప్రారంభించారు. ఎయిడ్స్ నియంత్రణ, నివారణతో పాటు రక్తదానం గురించి, అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. అడిషనల్ డీఎంహెచ్ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

అమ్మవారి సన్నిధిలో భైంసా ఏఎస్పీ పూజలు

నవతెలంగాణ-బాసర

సరస్వతి దేవి అమ్మవారిని శనివారం భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అమ్మవారి సన్నిధిలో ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ కుటుంబ సభ్యులచే ఆలయ అర్చకులు ప్రత్యేక కుంకుమార్చన పూజలు జరిపించి, హారతినిచ్చి ఆశీర్వదించారు. ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి శాలువాతో సత్కరించి, అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. వీరి వెంట బాసర ఎస్సై గణేష్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల భద్రతకు పోలీసుల సాకారం

నవతెలంగాణ-తాండూర్

మహిళలకు రక్షణ కల్పించేందుకు పోలీసు వ్యవస్థ సాకారాన్ని అందిస్తుందని బెల్లంపల్లి ఏసీపీ సదయ్య తెలిపారు. శనివారం బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని గర్ల్స్ జూనియర్ కాలేజ్‌లో ఉమెన్ సేఫ్టీ పైన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళల రక్షణగురించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చట్టాలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి మహిళకు చట్టాలపై అవగాహన ఉండాలని అన్నారు. సమాజంలో మహిళలు మగవారితో పోటీపడి ఉద్యోగాలు సాధించాలని కోరారు. భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలంటే కష్టపడి చదవాలని అన్నారు. విద్యార్థినుల, మహిళల రక్షణకోసం షీ టీమ్ సిబ్బంది పనిచేస్తుందని తెలిపారు. మఫ్టీల్లో ప్రధాన కూడళ్ల, రద్దీ ప్రదేశాలలో మహిళా పోలీస్ వ్యవస్థ రక్షణగా ఉంటుందని తెలిపారు. సైబర్ స్పేస్‌లో గోప్యత పాటించడం, ఈ షీటీమ్స్, సైబర్ నేరాల గురించి, ఈవ్ టీజింగ్ గురించి క్లుప్తంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాళ్లగురిజాల ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది, టీచర్స్, తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయంతో రైతులకు ఇబ్బందులు

నవతెలంగాణ-లోకేశ్వరం

మండల కేంద్రంలోని పుస్పూర్ గ్రామంలోని రైతులు విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సుద్దవాగు ఉప్పొంగి విద్యుత్ స్తంభాలు ట్రాన్స్‌ఫార్మర్లు కూలిపోయాయి. దీంతో వ్యవసాయ మోటార్లకు కరెంటు సరఫరా లేక వేసుకున్న పంటలకు నీరు సరిగా అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి విద్యుత్ మరమ్మతులు త్వరగా చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి

నవతెలంగాణ-బోథ్

రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 27వ రోజుకు చేరింది. రిలే నిరాహార దీక్షలో ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం నాయకులు దీక్షలో కూర్చున్నారు. దీక్షకు మద్దతుగా మాజీ మంత్రి గోడం నగేష్ ఎంపీపీ తుల శ్రీనివాస్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ బోథ్ మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసేంతవరకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రెవెన్యూ సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

పదవీ విరమణ చేసిన పోస్ట్ మ్యాన్‌కు సన్మానం

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



మండలానికి చెందిన సీనియర్ పోస్ట్ మ్యాన్ ఎస్‌కే హమీద్‌కు స్థానిక బీఎస్పీ నాయకులు ఘనంగా సన్మానించారు. పోస్టాఫీస్‌లో 44 ఏండ్లుగా సుదీర్ఘ సేవలు అందించిన హమీద్ శనివారం పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వృత్తిలో అంకిత భావంతో విధులు నిర్వర్తించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇంతగా ఇంటర్నెట్ సేవలు లేని కాలంలో ప్రజలు ఉత్తరాల ద్వారానే సమాచారం ఒక ప్రదేశం నుంచి ఇంకో ప్రదేశానికి పంపించే వారని అన్నారు. అప్పుడు సైకిల్ మీద తిరుగుతూ ఇంటింటికీ వెళ్లి ఉత్తరాలు అందజేశానని గుర్తు చేశారు. తన శేష జీవితం సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో గడపాలని బీఎస్పీ నాయకులు ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సోయం రామ్‌దాస్ మండల అధ్యక్షులు పెందొర్ అంకుష్, శివాజీ పాల్గొన్నారు.

బీసీ ఓట్లతో కేసీఆర్ కొత్త డ్రామా

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీసీల అభివృద్ధి సంక్షేమం కోసం బడ్జెట్‌లో రూ.7వేల కోట్లు పెట్టిన కేసీఆర్ ప్రభుత్వం దాంట్లో ఇప్పటికీ కనీసం రూ.200 కోట్లు ఖర్చు చేయకపోవడం సిగ్గుచేటని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గటిక క్రాంతి కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నడిబొడ్డున బీసీ భవనాలు నిర్మిస్తామన్న హామీ సైతం మాటలకే పరిమితమైందన్నారు. దళితబంధు మాదిరిగా బీసీ బంధు అని బీసీలను నట్టేటా ముంచారని అన్నారు. ఇక చివరాఖరికి ఎన్నికల సమయంలో లక్ష రూపాయలతో మరోసారి బీసీల గొంతుకోసే ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న మెజారిటీ బీసీ ఓట్లతో కేసీఆర్ ఆటలు ఆడుతున్నాడని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే జోగు రామన్న దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు. ఇచ్చే ఆ లక్ష రుణాల్లో సైతం 15 బీసీ కులాలనే చేర్చడం విడ్డురమని మండిపడ్డారు. ఈ నిరసనలో బీజేపీ నాయకులు ఉన్నారు.

అమ్మవారి సన్నిధిలో ముంబై హైకోర్టు న్యాయమూర్తి పూజలు

నవతెలంగాణ-బాసర

సరస్వతీ దేవి అమ్మవారిని శనివారం మహరాష్ట్ర ముంబై హైకోర్టు న్యాయమూర్తి శివకుమార్ దిగే కుటుంబ సమేతంగా దర్శించుకొని పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న వీరిని ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తిచే ఆలయ అర్చకులు ప్రత్యేక కుంకుమార్చన పూజలు జరిపించి, హారతి నిచ్చి ఆశీర్వదించారు. న్యాయమూర్తి శివకుమార్ దిగేను శాలువాతో సత్కరించి, అమ్మవారి ప్రసాదం అందజేశారు. వీరి వెంట తహసీల్దార్ పవన చంద్ర, ఎస్ఐ గణేష్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేరెంట్స్ భాగస్వామ్యంతో ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-తాండూర్

విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్టు బెల్లంపల్లి సీఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు అన్నారు. శనివారం సీఓఈలో జరిగిన పేరెంట్స్ డే సమావేశంలో పేరెంట్స్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గురుకుల సంస్థ అధికారుల పూర్తిస్థాయి సహకారంతో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులంతా అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. గత విద్యా సంవత్సరం పదో తరగతిలో వందశాతం ఇంటర్మీడియట్‌లో ఐఐటి, నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో బెల్లంపల్లి సత్తా సాటిందన్నారు. సాధించిన ఫలితాల్లో విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర బోధన సిబ్బంది పాత్ర, ఎంతగానో ఉందన్నారు. తల్లిదండ్రుల్లో ఆనందాన్ని నింపారని అన్నారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు పుదారి నగేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు ఇప్పరవి, కార్యదర్శి పెరుగు తిరుపతి, వైస్ ప్రిన్సిపాల్ కె.రాజ్‌కుమార్, జెవీపీ కొమ్ముల రాజేశ్వర్, దాసం అజిత, రాజేశం, షిండే దత్తప్రసాద్, ఎండీ రఫి, ఎండీ కౌసర్, నడిగోటి రాకేష్, తల్లిదండ్రులు దాగం మహేష్, గొర్లపల్లి సోమశేఖర్, గోగర్ల రమేష్, వెంకటస్వామి, సుద్దాల శంకర్, బానోతు సంపత్, కొమ్ముల శ్రావణి, చెప్పకుర్తి సతీష్, దాముఖ లక్ష్మణ్, అశోక్, వేల్పుల కిరణ్ పాల్గొన్నారు.